జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకం



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

మలక్‌పేట: జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, విద్యార్థులు ఏకాగ్రత, పట్టుదలతో చదివి లక్ష్య సాధనకు కృషి చేయాలని సెయింట్ జేవీయర్స్ హైస్కూల్ కరస్పాండెంట్ జి. హిజ్కియా అన్నారు. మలక్‌పేట ప్రొఫెసర్స్ కాలనీలోని పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐవీఎఫ్ మహిళా విభాగంలో నియామకాలు



నియామక పత్రాలు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, స్వప్న

నాగోలు: అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగంలో వివిధ డివిజన్ల కమిటీ సభ్యులకు శుక్రవారం ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, రాష్ట్ర మహిళా విభాగం ప్రథమ మహిళ ఉప్పల స్వప్న నియామక పత్రాలు అందజేశారు. చిల్కానగర్ ప్రెసిడెంట్‌గా కోల్పూరు నందిత, బీఎస్ రెడ్డి ప్రెసిడెంట్‌గా పి.లావణ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా పద్మ, కల్యాణిలను నియమించి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించాలి

చాదర్‌ఘాట్: శాంతి భద్రతల పరిరక్షణలో పీస్ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ సైదులు కోరారు. చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనను శుక్రవారం పీస్ కమిటీ సభ్యుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ, స్థానిక సమస్యలు ఉంటే పీస్ కమిటీ సభ్యులే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు చౌకి రవికుమార్, జఫర్ ఇక్బాల్, మహ్మద్ సేవా గౌస్, అస్లం ఖురేషీ పాల్గొన్నారు.

కనుల పండువగా ప్రత్యంగిరాదేవి బ్రహ్మోత్సవాలు



అమ్మవారి ఆలయంలో యాగం చేస్తున్న వేదపండితులు



ప్రత్యంగిరాదేవికి మహా నక్షత్ర హారతి

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కే పురంలోని శ్రీ ప్రత్యంగిరా దేవి ఆలయ బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు, నక్షత్ర హారతి ఇచ్చారు. దేవతా హోమాలు, మహిళచే అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రత్యంగిరా పరమేశ్వరీదేవి ఎంతో మహిమ గల దేవత అని, ఆదిపరాశక్తి ప్రత్యేక రూపమని తెలిపారు. కార్యక్రమంలో చాణిక్య శర్మ, విట్టల్ శర్మ, సాయికుమార్‌శర్మ, మునిపల్లె సువర్ణలత, అరుణ,హేమ పాల్గొన్నారు.

నేడు అమ్మవారికి అన్నాభిషేకం..

శనివారం ఉదయం ప్రత్యేంగిరాదేవికి అన్నాభిషేకం, సాయంత్రం 6 గంటలకు అమ్మవారి పల్లకి సేవ ఊరేగింపు జరుగుతుందని ఆలయ సెక్రటరీ శ్రీనివాస్ తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు.

రైతుబజార్లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్, వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో..) టమోటా లోకల్ 09, వంకాయ 23, బెండ 45, పచ్చిమిర్చి 45, కాకర 38, బీర 28, క్యాలీఫ్లవర్ 18, క్యాబేజీ 25, క్యారెట్ 23, దొండ 28, ఆలు 23, ఉల్లి 24, గోకర 40, దోస 16, సొర 11, పొట్ల 18, అరటి 09, చిక్కుడు 45, అర్వి 45, మునగ 45, చిలగడదుంప 60, బీట్‌రూట్ 23, కీర 18, ఫ్రెంచ్ బీన్స్ 40, క్యాప్సికమ్ 60. శనివారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే ఈ ధరలు అమలులో ఉంటాయి.

పీఈటీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

హుడాకాంప్లెక్స్: వ్యాయామ ఉపాధ్యాయులకు సంబంధించి కేవలం 182 పోస్టులను మాత్రమే చూపడం నిరుద్యోగులను నిరాశ పరిచిందని ఫిజికల్ ఆర్మీ అకాడమీ చైర్మన్ నందునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న 1,512 పోస్టులను ఈ మెగా డీఎస్సీలోనే నోటిఫికేషన్ జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 192 ఆదర్శ పాఠశాలల్లో ఒక్క ప్రభుత్వ పీఈటీలు లేరన్నారు. 15,322 ప్రైమరీ పాఠశాలల్లో 3,145 అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో ఒక్క పోస్టు నియామకం జరగలేదన్నారు. జూనియర్ కళాశాలల్లో ఉన్న 303 జూనియర్ లెక్చరర్ పీడీ ఖాళీలను, డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న 110 వ్యాయామ ఉపాధ్యాయ అసిస్టెంట్ ప్రొఫెసర్లను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పీఈటీ ట్రైనింగ్ చేసిన అభ్యర్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు.

ఎక్కడ చూసినా గుంతలమయం

- మరమ్మతులపై అధికారుల నిర్లక్ష్యం
- రాకపోకలకు జనం అవస్థలు
- ఇదీ గడ్డిఅన్నారం డివిజన్‌లోని పరిస్థితి

కంకర తేలి అధ్వానంగా కాలనీల రోడ్లు



మధురాపురి కాలనీలో గుంతలుపడ్డ రహదారి

చైతన్యపురి: గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కాలనీల్లో ఎక్కడ చూసినా రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. కంకర తేలి, గుంతలు పడి ప్రమాదకరంగా మారడంతో స్థానికులు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్లపై ప్రయాణిస్తూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు కాలనీ రోడ్ల మరమ్మతుపై దృష్టి పెట్టాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.

- గడ్డిఅన్నారం డివిజన్‌లోని మధురాపురి, గౌతంనగర్, లలితానగర్ తదితర కాలనీల్లో సీసీ రోడ్ల పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది.
- డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనుల కోసం రోడ్లను తవ్వుతున్న కాంట్రాక్టర్లు, అధికారులు పనులు పూర్తయిన వెంటనే రోడ్డు ప్యాచ్ వర్క్‌లు చేయకుండా అలాగే వదిలేస్తున్నారని ఆయా కాలనీల ప్రజలు ఆరోపిస్తున్నారు.
- కంకర తేలి, గుంతలు పడ్డ కాలనీల రోడ్లపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు తెలిపారు.
- ముక్కు పిండి పన్నులు వసూలు చేసే జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించటంలో నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- కార్పొరేటర్, అధికారులు సత్వరం స్పందించి అధ్వానంగా మారిన కాలనీ రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.



గౌతంనగర్ కాలనీలో అధ్వానంగా మారిన రోడ్డు



స్వర్ణకార వీధిలో రోడ్డు పరిస్థితి ఇదీ

అన్ని కాలనీల్లో అదే పరిస్థితి



డివిజన్‌లోని ఏ కాలనీలో చూసినా రహదారులు ఘోరంగా ఉన్నాయి. సీసీ రోడ్ల నిర్మాణం నాసిరకంగా జరగడంతో పలుచోట్ల గుంతలు పడి, కంకర తేలి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. డ్రైనేజీ, తాగు నీరు పైపులు వేసేందుకు తవ్విన రహదారులకు మరమ్మతు చేయకపోవడంతో గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. పలుచోట్ల మ్యాన్‌హోళ్ల కవర్లు కుంగిపోయి ప్రమాదాలు జరుగున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేయించాలి.

– రాచకొండ రాజు, మధురాపురి కాలనీ

త్వరలోనే ఎస్సీ వర్గీకరణ



మాదిగ అమరవీరులకు నివాళులర్పిస్తున్న మందకృష్ణ మాదిగ, సుధాకర్ తదితరులు

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

నాగోలు: ఎస్సీ వర్గకరణ కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగఫలంతో త్వరలోనే సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ సాధించబోతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మదిగ అన్నారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తిన సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ బాబాసాహెబ్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద ఎస్సీ వర్గీకరణ సాధనలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ, అనేక సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ ఉద్యమం చివరి దశకు చేరుకుందన్నారు. త్వరలోనే ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ జరుగుతుందని తెలిపారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో నాయకులందరూ కలిసి కట్టుగా పనిచేసి ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కొత్తపేట డివిజన్ నుంచి పరశురాం మాదిగ, ముత్యాలు మాదిగ, పుల్లయ్య మాదిగ హస్తినాపురం డివిజన్ నాయకులు అడివయ్య మాదిగ, రంగయ్య మాదిగ, అనంత నరసింహులు మాదిగ, చిరంజీవి మాదిగ, బలరాం మాదిగ, నాగోల్ డివిజన్ నాయకులు మహర్షి మాదిగ, నవీన్ మాదిగ తదితర పాల్గొన్నారు.

‘శ్రీ చైతన్య’లో ఘనంగా జాతీయ సైన్స్ డే



లక్డీకాపూల్: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గాయత్రి నగర్ శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్ పో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏజీఎం సతీష్ హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ చైతన్య యజమాన్యం ఎల్లప్పుడూ శాస్త్ర సాంకేతిక వైజ్ఞానిక రంగాల వైపు విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల సైన్స్ ప్రాజెక్టు మోడల్స్‌ను సందర్శించిన ఆర్‌ఐ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ రఘు వంశీలు విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఫణి మాధవి మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులను వివిధ రంగాలలో ప్రోత్సహించడమే తమ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో డీన్ వెంకట్ ఏఓ భాస్కర్ రెడ్డి, సీ బ్యాచ్ ఇన్‌చార్జి శరత్, ప్రైమరీ ఇన్‌చార్జి అతియాతో పాటు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొని వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు.

హైలెవల్ బ్రిడ్జి నమూనాల్లో మార్పులు చేయండి

ఇంజినీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే బలాల ఆదేశం



ఇంజినీరింగ్ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట: మూసారంబాగ్ హైలెవల్ బ్రిడ్జి ప్రతిపాదిత నమూనాల్లో మార్పులు చేయాలని మలక్‌పేట ఎమ్మెల్యే బలాల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బ్రిడ్జి నిర్మాణం కోసం రోడ్డుకు ఇరువైపులా అధికారులు చేసిన మార్కింగ్‌లో తమ ఆస్తులు కోల్పోయి జీవనోపాధి లేక నడిరోడ్డున పడతామని, తమకు న్యాయం జరిగేలా చూడాలని కొందరు యాజమానులు గతంలో ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే శుక్రవారం పంజేషాలోని కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్రిడ్జి నిర్మాణంపై అధికారులతో చర్చించారు. బ్రిడ్జి నిర్మాణం కోసం మార్కు చేసిన దానిలో స్థానికులు ఎక్కువగా ఆస్తి కోల్పోకుండా నమూనాల్లో సవరణ చేయాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. ఎంఐఎం నేత కనుకుల రవీందర్ రెడ్డి, వెస్ట్‌ప్రశాంత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి ధనుంజయ, ఉపాధ్యక్షుడు నిరంజన్ సాగర్, సలహాదారులు అశోక్, దశరథ్‌గౌడ్, రవీందర్, ప్రకాశం, అశోక్, హమీద్ అన్సారీ, వెంకటేష్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులు మానసిక స్థైర్యం పెంచుకోవాలి: ఏఐవైఎఫ్

సైదాబాద్: వార్షిక పరీక్షల వేళ ఇంటర్ విద్యార్థులు మానసిక స్థైర్యాన్ని పెంచుకోవాలని ఏఐవైఎఫ్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్ సూచించారు. శుక్రవారం ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణి కాలనీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఆలస్యం కారణంగా పరీక్ష కేంద్రంలోకి వెళ్లలేక మనస్తాపంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడటం అందరినీ కలిచివేసిందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సరైన సమయంలో కేంద్రానికి వెళ్లేలా ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. జీవితం ఎంతో విలువైనదని, అనుకోని కారణాల వలన కేంద్రాలకు ఆలస్యంగా వెళ్లిన వారు క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన సూచించారు. నిముషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదనే నిబంధనపై ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు పునరాలోచించాలని ఆయన కోరారు.

ఆదాయంలో హైదరాబాద్ మార్కెట్ రాష్ట్రంలోనే ముందంజ

జేడీ సయ్యద్ ఇఫ్తేకార్ నజీబ్



చాదర్‌ఘాట్: రాష్ట్రంలోనే మార్కెట్ ఆదాయంలో హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ ముందు వరుసలో ఉందని మార్కెట్ పర్సన్ ఇన్‌చార్జ్, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ హైదరాబాద్ రీజియన్ అధికారి సయ్యద్ ఇఫ్తేకార్ నజీబ్ అన్నారు. శుక్రవారం ఆయన మలక్‌పేట మార్కెట్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మార్చి 31 నాటికి హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ ఆదాయం రూ.12 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా, ఫిబ్రవరి 29 వరకే టార్గెట్ పూర్తి చేసి రాష్ట్రంలోనే ప్రథమంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మార్కెట్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వేసవి సమీపిస్తుండటంతో మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ అంతటా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మిర్చి ఘాటు తట్టుకునేందుకు హమాలీలు విశ్రాంతి గదులను వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా వ్యాపారులతో చర్చలు జరపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎస్ దామోదర్, సిబ్బంది పాల్గొన్నారు.

సాయి ఆలయంలో ముగిసిన పవిత్రోత్సవాలు

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో మూడు రోజులపాటు నిర్వహించిన బాబా పవిత్రోత్సవాలు శుక్రవారం ముగిశాయి. సంస్థాన్ వేద పండితులచే అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ గుండ మల్లయ్య తెలిపారు. చివరిరోజు మహా పూర్ణాహుతి, అష్టోత్తర కలశాభిషేకం, అఖండ బలి, శిఖరాభిషేకం, ఆలయ సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిచామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి ఆర్ఎస్ శంకరరావు, మాజీ అధ్యక్షుడు నర్సింహగుప్తా, సంస్థాన్ కార్యవర్గ సభ్యులు, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్న వేద పండితులు

ఫ్లైఓవర్ పనులను సత్వరం పూర్తి చేయండి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



ఫ్లైఓవర్ పనులపై అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారును ఆదేశించారు. శుక్రవారం ఎస్ఆర్‌డీపీ పనుల్లో భాగంగా నియోజకవర్గంలో జరుగుతున్న ఫ్లైఓవర్ పనులపై తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బైరామల్‌గూడలో లూప్ ఆకారంలో నిర్మించిన స్కైఫ్లైఓవర్ పనులు దాదాపు పూర్తయ్యాయని అన్నారు. ఎల్‌బీనగర్ నుంచి చంపాపేట వరకు వెళ్లే ఫ్లైఓవర్ పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆయన అధికారులకు తెలిపారు. ఈ పనులను సకాంలో పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరలో పార్లమెంటు ఎన్నికల కోడ్ వస్తే పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంటుందని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పనులను వేగవంతం చేయాలని కోరారు. సమీక్ష సమావేశంలో ఎస్ఈ రవీంద్‌రెడ్డి, ఈఈ రోహిణి, డీఈ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఆదివారం ఆస్తి పన్ను పరిష్కార వేదిక

- మూడు సర్కిళ్ల కార్యాలయాల్లో ఏర్పాటు
- ఉదయం 9.30 నుంచి మ.1 గంట వరకు నిర్వహణ



ఎల్‌బీనగర్ సర్కిల్ కార్యాలయం

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్‌లోని జీహెచ్‌ఎంసీ మూడు సర్కిళ్ల కార్యాలయాల్లో ఈ నెల 3,10, 17, 24, 31 (ప్రతి ఆదివారం) తేదీల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు ఆస్తి పన్ను పరిష్కార వేదిక నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఆస్తి పన్నుకు సంబంధించి ఇంటి యజమానులకు ఏమైనా సందేహాలు ఉంటే ఈ ఆస్తి పన్ను పరిష్కార వేదిక ద్వారా పరిష్కరించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. తమకు ఆస్తి పన్ను ఎక్కువగా వస్తోందని తగ్గించాలని కొందరు, పెనాల్టీలు అధికంగా విధించారని మరి కొందరు ఫిర్యాదు చేస్తున్నారని అధికారులు తెలిపారు. ఇలాంటి ఫిర్యాదులన్నింటినీ అధికారులు సత్వరం పరిష్కరించేందుకు ఈ పరిష్కార వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రతీ ఆదివారం నిర్వహించే ఆస్తి పన్ను పరిష్కార వేదికలో ఏఎంసీలు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు బిల్ కలెక్టర్లు పాల్గొంటారని అధికారులు పేర్కొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి : కొప్పుల



కార్పొరేటర్ సన్మానిస్తున్న సూర్యోదయ కాలనీనూతన కార్యవర్గ సభ్యులు

మన్సూరాబాద్: కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన సూర్యోదయనగర్ కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గం శుక్రవారం కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీలో డ్రైనేజీ, తాగునీటి లోప్రెషర్, వీధి దీపాలు, చెత్త తదితర ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు కొంగరి నర్సింహారావు, మధుసూదన్‌రెడ్డి, రాంగోపాల్, ప్రేమ్‌చందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, రాజయ్య, రామాధర్మారెడ్డి, కృష్ణారెడ్డి, సత్యనారాయణ, రవికుమార్, స్వప్నారెడ్డి, నగేష్, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఎయిర్‌టెక్ వాహనం కేటాయించాలని వినతి



వాటర్‌వర్క్స్ జీఎంకు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

సైదాబాద్: మెరుగైన పారిశుద్ధ్య నిర్వాహణ కోసం సైదాబాద్ సెక్షన్‌కు ఎయిర్‌టెక్ వాహనాన్ని కేటాయించాలని వాటర్‌వర్క్స్ అధికారులను కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆమె వాటర్‌వర్క్స్ జనరల్ మేనేజర్ ఖాదీర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సైదాబాద్ డివిజన్ పరిధిలోని శంకేశ్వర బజార్‌లో, మూడుగుళ్ల చౌరస్తా నుంచి ఏకలవ్య నగర్ వరకు నూతన సివరేజీ పైప్‌లైన్లు నిర్మించాలని కోరారు. అలాగే, మాధవనగర్ కాలనీలో నూతన వాటర్ పైప్‌లైన్లు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ వెంట మలక్‌పేట నియోజకవర్గ ఓబీసీ కన్వీనర్ రాజేష్ ఉన్నారు.

‘ఈస్టర్ సన్‌రైజ్’ సన్నాహక సమావేశం



సమావేశానికి హాజరైన పాస్టర్లు, క్రైస్తవ నాయకులు

మలక్‌పేట: నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్టు చర్చిలో ఈస్టర్ సన్‌రైజ్ హిల్‌టాప్ సర్వీస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రోల మాణిక్యం అబ్రహం మాట్లాడుతూ, ఈనెల 29న ఆస్మాన్‌ఘడ్‌లో నిర్వహించనున్న ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనలకు మలక్‌పేటలోని క్రైస్తవులు, విశ్వాసులు హాజరయ్యే విధంగా చూడాలని కోరారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకుని చేపట్టనున్న ‘రన్ ఫర్ జీసెస్’ కార్యక్రమానికి అధిక సంఖ్యలో యువతను తరలించేందుకు కృషి చేయాలన్నారు. పాస్టర్లు డాక్టర్ రెవరెండ్ మెన్నోజోయల్, శాంతకుమార్, మోజెస్, క్రిస్టోఫర్ రాజ్, ఎంఎస్ వన్య ఇమ్మానుయేల్, యేసురత్నం, క్రైస్తవ సంఘాల నాయకులు జీబీ జయరాజ్, డేవిడ్ ఆర్టీసీ సామ్యూల్, యువరాజ్, శ్రీధర్ పాల్గొన్నారు.